యూనిట్ 3

# 11. లడ్డూ బాధ

**చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి**



★ పిల్లల చేతుల్లో ఏమున్నాయి?

★ పిల్లలు అలా ఎందుకు చూస్తున్నారు?

★ లడ్డూ, ఐస్‌క్రీంలు పిల్లలతో ఏమంటున్నాయి?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



3rd Telugu FL initial pages fina89 89 28-08-2012 13:33:03

ఉన్నట్లుండి బెల్లంలడ్డుకు
ఉడుకుబోత్తనం వచ్చేసింది.
రెక్కలు కట్టుక విధాత దగ్గర
కొక్క పరుగులో వచ్చిపడింది.




ఎగా దిగా ఆశ్చర్యంతో
చూచెను దేవుడు బెల్లంలడ్డును
విశేషమేమని అడిగేలోగా
విసురుగా ఏకరుపెట్టెను లడ్డు

**బెల్లం లడ్డు :** మూలన జేరిన ముసలమ్మలకీ
దంతాలూడిన తాతయ్యలకీ
ముసిముసి నవ్వుల పసిపిల్లలకీ
ఎల్లవారికీ నేనే లోకువ



ఇతరుల జోలీ శొంఠీ ఎరుగక
కుదురుగ గూట్లో కూర్చుని ఉంటే
వచ్చే పోయే ప్రతివాళ్ళూ నను
నోట్లో వేసుక పోవడమేనా?



మానవులెవ్వరు మర్యాదెరుగరు
మునుముందుగ నా అనుమతి కోరరు
గోళ్లని గిల్లీ పళ్లను కొరికీ
నే నగుపిస్తే నిలువు దోపిడీ!

ఈగలు, చీమలు, దోమలు, నుసమలు
యాక్కురారీ పెను బొద్దెంకలు
సకల కీటములు యథాశక్తి నను
సతాయించుకొని తింటూ ఉంటవి.


3rd Telugu FL initial pages fina90 90 28-08-2012 13:33:03

బుద్ధీ, జ్ఞానం లేని కీటముల
పద్ధతి ఇంతే లెమ్మనుకుందాం
జ్ఞానం కలిగిన మానవజాతికి
సైత మిదెక్కడి పొయ్యేకాలం?



బుగ్గలలోపల మగ్గుచునుందును
నోటిరోటిలో నుగ్గగుచుందును
ఎవ్వరికెన్నడు నెగ్గుదలంపని
నను వేధించుట సబబంటావా?

సమస్త వస్తు ప్రపంచకంబును
పరికల్పించిన బ్రహ్మదేవుడా!
నా ఆక్రోశము నాలకింపవా?
ఈ అన్యాయము నాపజాలవా?



**బ్రహ్మదేవుడు :** "పసిడి ఛాయలో మిసమిసలాడే
పేరు వినగనే నోరూరించే
ఏడుపు నవ్వుగా ఇట్టే మార్చే
పిల్లలు మెచ్చే బెల్లంలడ్డూ!

ఎల్లరు మెచ్చే బెల్లంలడ్డూ
వెళ్లవె త్వరగా ఇక్కడినుంచి
వెళ్ళకపోతే నిన్ను నోటిలో
వేసుకొనాలనిపించును, నాకే."



డా॥ మహీధర నళినీమోహన్

**మూలం :** కోతి తపస్సు గేయ కథలు - బాలల అకాడమీ



3rd Telugu FL initial pages fina91 91 28-08-2012 13:33:03

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



అ) ఈ గేయం దేన్ని గురించి ఉంది? ఈ గేయం చదివితే మీకేం అనిపించింది?


ఆ) చిత్రం చూడండి. బెల్లంలడ్డూ ఏం చెబుతున్నదో చెప్పండి.

ఇ) బ్రహ్మదేవునికి బెల్లంలడ్డూ తన బాధని ఏమని వివరించిందో మీ మాటల్లో చెప్పండి.

ఈ) బెల్లంలడ్డూకు జరిగిన అన్యాయానికి మీరైతే ఏం సమాధానం చెప్తారు ?

ఉ) బ్రహ్మదేవుడు చెప్పిన మాటలు విని మళ్ళా లడ్డూ ఏం చెప్పి ఉంటుందో ఊహించి చెప్పండి.

### II ధారాళంగా చదవండి - అర్థం చేసుకొని చెప్పండి. రాయండి




అ) గేయం చదవండి. పాఠంలోని సంయుక్త పదాలకింద గీత గీయండి.

ఆ) కింది వాక్యాలు తారుమారైనాయి. గేయకథాక్రమంలో వాటిని ఉంచండి.

1. నా బాధను వినవా ? ఈ అన్యాయమును ఆపవా ?
2. ఏమిటి విశేషాలు అని అడిగేలోపే విసురుగా బెల్లంలడ్డూ తన గోడు చెప్పింది.
3. ఉన్నట్టుండి బెల్లంలడ్డూకు ఉడుకుబోతుతనం వచ్చేసింది.
4. వచ్చే పొయ్యే ప్రతివాళ్ళు నన్ను నోట్లో వేసుకపోవడమేనా ?
5. ఎగా దిగా బ్రహ్మదేవుడు బెల్లంలడ్డును చూశాడు.
6. ఒక్క పరుగులో బ్రహ్మదేవుడి దగ్గరికి రెక్కలు కట్టుకుని వచ్చింది.

ఇ) గేయం చదవండి. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



1. "రెక్కలు కట్టుకు వచ్చి" అనే మాట ఉంది కదా! దీనికి అర్థం ఏమిటి?
2. బెల్లంలడ్డూ మనుషుల గురించి ఏమని చెప్పింది?
3. బెల్లంలడ్డు తనను అందరూ ఎలా తింటారని చెప్పింది?
4. బెల్లంలడ్డు ఏమని బ్రహ్మదేవుని వేడుకుంది?
5. బ్రహ్మదేవుడు బెల్లంలడ్డూను ఏమని పొగిడాడు ?



© SCERT not to be republished

3rd Telugu FL initial pages fina92 92 28-08-2012 13:33:03

## III ఆలోచించి రాయండి



అ) బెల్లంలడ్డు తన బాధను బ్రహ్మదేవునికి చెప్పింది కదా ! మీ ఇష్టాలు, కష్టాలు మీరు ఎవరికి చెప్తారు ? ఏమని చెప్తారో రాయండి ?

ఆ) బెల్లంలడ్డూకు ఎందుకు అంత కోపం వచ్చింది? తనకు జరిగిన అన్యాయానికి మీరైతే ఏమి చేస్తారు?

ఇ) చివరికి బ్రహ్మదేవుడు బెల్లంలడ్డూను అలా అనడం సరైనదేనా ?

ఈ) బెల్లంలడ్డు మనుషులందరికీ మర్యాదలేదని ఎందుకు అన్నది?

## IV పదజాలం



అ) గేయంలో ( ?, ! ) గుర్తులకు ముందున్న పదాలను గుర్తించండి. వాటితో మరో వాక్యాన్ని సొంతమాటల్లో రాయండి.

ఉదా : పోవడమేనా?

నువ్వు నాతో చెప్పకుండా అలా పోవడమేనా ?

..................................................................

..................................................................



ఆ) బెల్లంలడ్డూలాగ తియ్యగా ఉండే పదార్థాల పేర్లు రాయండి.



.................... .................... ....................

.................... .................... ....................


ఇ) మీకిష్టమైన ఆహార పదార్థాలను కింది పట్టికలో రాయండి.

| తీపి వంటకాలు | కూరలు | వంటకాలు |
|---|---|---|
| ఉదా :జిలేబి | క్యాబేజి | బిర్యాని |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina93 93 28-08-2012 13:33:03




ఈ) కింది పదార్థాలు ఏవేవి ఎలా తింటారో రాయండి.



పాయసం .......................... సపోటా ..........................





చాక్లెట్.......................... సీతాఫలం ..........................

బిస్కెట్ .......................... ఐస్ క్రీం ..........................



మామిడిపండు .................. దోసెలు ..........................



## V సృజనాత్మకత



అ) పాఠంలో ఉన్న గేయాన్ని పొడిగించండి. నాటకీకరణ చేయండి.

ఆ) లడ్డూ తన బాధను దేవుడికి చెప్పింది కదా ! మీరు బాగా ఇష్టంగా తినేది ఏది ? అది తన బాధను దేవుడితో ఏమని చెప్పుకుంటుందో ఊహించి రాయండి.

ఇ) బ్రహ్మదేవుడి స్థానంలో మీరే ఉంటే ఏ సమాధానం చెప్తారో రాయండి ?

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



అ) బెల్లంతో చేసే వంటకాల వివరాలు సేకరించి రాయండి.

ఆ) బెల్లం, చక్కెర వంటి కిరాణా సామాన్ల పదాలను ఇంగ్లీషులో ఏమంటారో తెలుసుకొని రాయండి.

## VII భాషను గురించి తెలుసుకుందాం



అ) కింది వాక్యాలు చదవండి. నామవాచక పదాల కింద గీతగీయండి.

రమణయ్య మంచి రైతు. అతడు వరి, చెరుకు, మిరప పంటలు పండిస్తాడు. రాజమ్మ అతని భార్య. ఆమె భర్తకు పనులలో సహాయం చేస్తుంది. జ్యోతి, జగ్గు వాళ్ళ పిల్లలు. వాళ్ళు చక్కగా బడికి పోతారు.



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | కథాగేయాన్ని రాగంతో పాడగలను. | ఔను / కాదు |
| 2. | గేయకథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | బెల్లంలడ్డూ బాధను సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | నేను ఇష్టంగా తినే పదార్థం చెప్పుకొనే బాధలను గురించి రాయగలను. | ఔను / కాదు |

**ఇతరుల గురించి మంచిగా మాట్లాడితే నీ గురించి మాట్లాడుకున్నట్లే – లాటిన్ సూక్తి**

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina94 94 28-08-2012 13:33:03